# గార్హస్థ్య సుకాంతి

కవికొండల వెంకటరావు

★

నలుగురాడవాళ్ళెక్కడ కూర్చుంటే అక్కడే అదో ఇల్లనుకోండి. అందులోనూ వాళ్లతో పాటు పదిమంది పిల్లలూ చంటీవెంటీ సహావుంటే అదంతా పెద్ద సంసారం అని వెంటనే అనుకోని తీరాలిసిందే! పెనిమిటెక్కడ కూర్చున్నా తగువు లేని వ్యాపారం. ఈ తగువు లేకపోవడం మరీ కనిపిస్తుంది ప్రయాణాలప్పుడు, సాధారణంగా 'బోగీ'ల్లోను 'బ్రూహామ్మ'ల్లోను, ఎక్కడా మగడూ పెళ్లాం పక్కపక్కల్ని కాళ్ళూవేళ్ళూ మెల్లడేటట్టు కూర్చుని ప్రకాశించినవార్ని చూడలేదు. అందులోనూ హిందువుల్లో ఆ సాంప్రదాయం మందువత్ కించిత్. మహమ్మదీయుల్లో అసలే కానరాదు. విన్నారా? ఇదంతా ఎందుకు చెబుతూ వున్నానూ అంటే, ఈకథ చదివే పాఠకులముందు ఒకవింత ప్రదర్శింపబడేందుకు.

"మీరక్కడ అంతదూరాన్ని కాకపోతే ఇలా వచ్చి యిక్కడ కూర్చోకూడదుటండీ? ఇక్కడా వుంది బోలెడుచోటు" అంది ఇల్లాలు. ఆమె పేరు కుంజవిహారిణి. స్త్రీలల్లో స్త్రీలే అనుకుంటారు. "ఆడదంటే ఆలాంటి అందంగలిగి వుండాలి" అని ఆమెనుచూచి, ఇఖ పురుషులమాట చెప్పేదేమిటి? వయస్సు ముప్పైఅయిదు వున్నా మనమో అయిదు ఆమె చూపుల్లో చూపు కలుపుతూ తగ్గించుకోవచ్చు. లేని అందం ఒకడుంది అన్నా రాదుకదా! ఉన్నందం ఒకడు లేదన్నా పోదుకదా!

కుంజవిహారిణి పొడగరి సన్నచీర గీతల్లో తానూ ఒక గీతలా కలిసివున్నట్టుండిపోయింది. గొంతెత్తి పైమాట అనేదాకా అటట్టు వో స్త్రీ—చక్కనిచుక్క కూర్చుని వున్నదని గోచరించనే లేదు ప్రయాణికుల్లో వొక్కరికీని—ఎవడో ఒక్కడు మాత్రం అన్నాడు—"రైలుకన్న యీడీసెల్ ప్రయాణంలో సుఖమున్నదండీ. రైలు పైకీ క్రింద కుకుదింపు. ఇదుండా ఇది అలా యిలా ఉయ్యాలాలా ఊపుతుంది." అంటూ హస్తాభినయం పట్టాడు, ఆమెను చూస్తూ అనుకుంటాను—ఆమే వూగింది, ఆతడూ వూగాడు, మరికొందరూ వూగారు—ఆ అభినయమహాత్మ్య మేమిటో?

పెనిమిటి దూరాన్నుంచే అంటాడు "ఇక్కడ కిటికీవద్ద కూర్చుంటే పడియల్లోని కలవలమీద ప్రకాశించే సూర్యకాంతి వింతగా కనిపిస్తుంది. అందుకని ఇక్కడ కూర్చున్నాను" అని. నిజంగా ఆవలి దృశ్యం ఆలాంటిదే—ద్వారపూడి ఆచాయల శరత్కాలంలో, మళ్లోగట్టి వూయించినట్టు వూసి వుంటాయి కలవలు ఉదయం 7, 8 గంటలకల్లా!

ఇలా అన్నాడు పెనిమిటి అలా కేకేసింది కుంజ—"కుఱ్ఱవెధవ ఏడండీ? కనిపించడంలేదు. దగ్గఱకు గానీ రాలేదుగదా?" అంటూనే అలా కేకేస్తూనే నలుదెసలా పరకాయించింది. ఏడేళ్ళకొడుకు "డ్రైవరు ఒన్లీ" అని వ్రాసివున్న తలుపు గుబ్బట్టుకు తిప్పుతూవున్నాడు. అయిదేళ్ల కొడుకు అక్కణ్ణో ఆవలి బల్లమీద కూర్చున్న ఒక మహమ్మదీయుని గడ్డంమీది పొడుగు వెంట్రుకలు లాగుతూ అతగాడి నెత్తిమీది టోపీతీసికొని తన నెత్తిమీద పెట్టుకుంటూవున్నాడు. పదేళ్లకూతురు వేటే మరోకిటికీలోంచి ఖాంగావంగి బదీలరక కంటూవుంది—ఇంకా ఇంకా ముగ్గురు, ఆవిడ పిల్లలో పక్కావిడ పిల్లలో "బొబ్బకావా"లని ఒకపిల్ల, "అమ్మా! నాకు అలాంటిజోడు కావా"లని ఒకపిల్ల, ఇలా ఆ కారుకారంతా పిల్లలమయంగా తల్లులమయంగా వుండింది, వాళ్ళవాళ్ళ విశ్వరూపం విజృంభించినట్టు.

కుంజ—మళ్లీ అరిచింది? కుఱ్ఱకుంక కనబడ్డం లేదండీ ఏమయినాడో?" అంటూనే బల్లల క్రిందకు వంగిచూచింది. కుఱ్ఱకుంక—వాడికి రెండోయేడు వెళ్లి మూడోయేడు—వాడు అప్పటికప్పుడే తండ్రిదాకా పాకుంటూపోయి, తండ్రి తొడెక్కి కూర్చున్నాడు.

తండ్రి "ఇదుగోనే! ఇక్కడేవున్నాడే నా దగ్గఱ" అన్నాడు. కుంజ-కు కళ్ల నీళ్ల పర్యంతం

# ★ భక్తి - భుక్తి ★

ఠ ఠ ఠ మల్లు హనుమంతరావు ఠ ఠ ఠ

ఎదురెదుర గుళ్లు
గుళ్లలో రాళ్లు
రాళ్లు దేవుళ్లు
వాళ్లకు పళ్లు
భక్తా—? భుక్తా—?

♦ ♦ ♦

కొన్ని తప్పెట్లు
కొన్ని చప్పట్లు
తప్పెట్లు పెటపెట్లు
చప్పట్లు చరుపుళ్లు
ఛీంకారంలో ఓంకారం

♦ ♦ ♦

పిల్లలకు బళ్లు
పెద్దలకు గుళ్లు
ఎద్దులకు బళ్లు
గద్దలకు గుళ్లు
మొద్దులకు వాగుళ్లు

♦ ♦ ♦

గజగజ లాడే చలి
గిజగిజ లాడే జనం
గరగర లాడే కంకర
గిరగిర తిరిగే పిల్లలు

♦ ♦ ♦

గుడి ముందర మేళాలు
గుళ్లో మోగే తాళాలు
గుడి ముందర గుద్దుళ్లు
గుళ్లో మోగే మద్దెళ్లు
భక్తికా—? భుక్తికా—?

♦ ♦ ♦

ఆహారం కోసం
అగ్రహారం వెడితే
బలిహారం దగ్గర
ఫలాహారం దొరికింది

♦ ♦ ♦

కట్టెలు కొట్టటం
పెట్టెలు మోయటం
బట్టలు ఉతకటం
ఒట్టులు పెట్టడం

♦ ♦ ♦

దెబ్బ లాడటం
బొబ్బలు పెట్టటం
దిబ్బలు ఎక్కటం
దబ్బున దిగటం

♦ ♦ ♦

దేనికి అంటాను.

---

వచ్చింది కామోసు బల్లక్రిందకూడా చుట్టాడు కా పడకపోతే—కళ్ల నీళ్లు తుడుచుకుంటూ నవ్వుతూ" ఇలా ఇవ్వండి వాణ్ణి. ఒక్కమా టిలా ఇవ్వండి" అంది. ఇక్కడ వీడి పూలుచూచి ఆనందినూవుంటే అక్కడికి ఛుర్మరటా వెందుకు?" అంటూ కుంజ— వంక పాలాలవంక చూస్తూవున్నాడు, ఆమె పెని మిటి. పడియల్లోని నీటిమీదినుంచి పైకి ప్రతిబింబించే ఎండ కాంతి లేలేతగా కుంజ ముఖమ్మీదగా సరంబీకి తగిలి సమస్తానికీ వింతకాంతి నిచ్చింది ఓ కాస్సేపు.

ఆ కాస్సేపటిలోను సాహేబయ్య అంటాడు. "పెళ్ళాం కళ్ళల్లోని కాంతికన్న పడియలమీది కాంతి గొప్పదనుకుంటున్నాడు ఆ అయ్య "ఎల్ల కానం కుఖంగా వరిధిల్లుతల్లీ! ఈ పిల్లోడు మన పిల్లోడేనా?" అంటూ తనగడ్డం లాగుతూవున్న లడ్కాను తాను తప్పించుకుంటూ వొప్పించేడు.

ప్లాట్ ఫారమ్మీద బూచీకళ్లు! "సామర్లకోట! ఆవ్ జీ! తుమ్ ఆవ్ జీ!" అంటూ బురకాలోంచి పిలుపు సాహేబు "తల్లీ! సలామ్!" అంటూ కుంజ వంక చూస్తూ బండీ దిగిపోయాడు.

గాడీ దిగుతూ కుంజను కుంజ—పెనిమిటి అడి గేడు "ఆ సాహేబు ఎవడో తెలుసునా?" అని. కుంజ—"ఆ బూచీ పెనిమిటి కాదూ?" పెనిమిటి "అదే నే చెప్పబోయాదీని-ఆమె కళ్ళు చూశావు! బురకావలల్లోంచి ఎలా మెఱసిపోయాయో!" కుంజ-తనలో, "నాకళ్ళ కాంతి నలా మెచ్చుకున్న వాడెవడైనా వున్నాడా యీలోకంలో?—" మెడ నరాలు కనబడేలా బిట్టు నిట్టూర్చింది.